తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
సోమవారం
04 ఆగస్టు 2025
పేజీలు : 10
Follow :




## కార్మిక వ్యతిరేక విధానాలపై
# పోరాడుదాం : సిఐటీయు

**జడ్చర్ల, ఆగస్టు 3 (జనం సాక్షి):**
కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాటం చేద్దామని సిఐటియు జిల్లా అధ్యక్షులు దీప్లా నాయక్ అన్నారు. జడ్చర్ల అంబేద్కర్ కళాభవన్ లో ఆదివారం నిర్వహించిన సిఐటియు జిల్లా రాజకీయ శిక్షణ తరగతుల్లో 2వ రోజు ట్రేడ్ యూనియన్ పని పద్ధతులు అనే అంశంపైన సిఐటియు జిల్లా అధ్యక్షులు దీప్లా నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి, జిల్లా సహాయ కార్యదర్శి తెలుగు సత్తయ్య వివరించారు. ఈ సందర్భంగా దీప్లా నాయక్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక వర్గానికి వ్యతిరేకంగా, కార్పొరేట్లకు అనుకూలంగా తెచ్చిన నాలుగు లేబర్ కోడులు కార్మికులకు ఉరికొయ్యలుగా మారాయని, వాటికి వ్యతిరేకంగా రాజీలేని పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.

జిల్లా ప్రధాన కార్యదర్శి కురుమూర్తి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఎనిమిది గంటల సమయాన్ని వివిధ రాష్ట్రాలలో 10, 12, 14 10 గంటలుగా అమలు చేయడం దుర్మార్గమని, కార్మికులు పోరాడి సాధించుకున్న 8 గంటల పని సమయాన్ని పెంచి కార్పొరేట్, పెట్టుబడిదారులకు ఊడిగం చేయడానికి ప్రవేశపెట్టిందన్నారు. జిల్లా సహాయ కార్యదర్శి తెలుగు సత్తయ్య మాట్లాడుతూ రెండు రోజుల రాజకీయ శిక్షణ తరగతుల్లో శిక్షణ పొందిన కార్మికులు సంఘటితంగా పోరాటాలకు సిద్ధం కావాలని, కేంద్ర ప్రభుత్వం తెచ్చిన కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్లు అమలు కాకుండా రాజీలేని పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వసియా బేగం, చంద్రకాంత్, రాజ్ కుమార్, వర్ధ గాలన్న ,కమరలి, వి కురుమూర్తి, వెంకటేష్ గౌడ్, చెన్నయ్య, కృష్ణయ్య, బాల నాగయ్య, శేఖర్ రెడ్డి ,రమేష్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



# అఖిల భారత జాతీయ ఓబీసీ 10వ మహాసభ పోస్టర్ ఆవిష్కరణ

**మహమ్మదాబాద్ /గండిడ్, ఆగస్టు 3 (జనంసాక్షి)**
: ఈనెల 7న గోవా రాష్ట్రంలో జరగబోయే శ్యాంప్రసాద్ ముఖర్జీ స్టేడియంలో జరిగే ఓబీసీ 10వ జాతీయ మహాసభను జయప్రదం చేయాలని ఓబీసీ సంఘం మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు దోమ వెంకటేష్ కోరారు. ఆదివారం మహమ్మదాబాద్ మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు వేణుగౌడుతో కలిసి మహాసభ పోస్టర్ విడుదల చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మేమెంతో మాకంతా వాటా కావాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్‌లో ప్రకటించిన విధంగా బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని అన్నారు. పార్టీలకతీతంగా బీసీలు ఐక్యంగా జాతీయ మహాసభలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీను, గోపాల్, సత్యం, అంజి, హరి, నర్సింలు, దస్తయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## పదోన్నతి లభించి.. దుర్గమ్మను దర్శించి



**పాపన్నపేట, ఆగస్టు 03 (జనంసాక్షి):**
ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మెదక్ జిల్లా ఏడుపాయల వనదుర్గమ్మ ఆలయం. ఆదివారం అమ్మవారిని మెదక్ ఆర్డీవో రమాదేవి కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు శంకర్ శర్మ మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి వారికీ తీర్థ ప్రసాదాలు అందజేశారు. దేవస్థాన సిబ్బంది ప్రతాప్ రెడ్డి వారికకీ శాలువాతో ఘనంగా సత్కారించారు. కాగా ఆమెకు ఇటీవల స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్‌గా పదోన్నతి లభించింది.

# యువత మత్తుకు దూరంగా ఉండాలి

**పేట సిఐ శివశంకర్**



**నారాయణపేట జిల్లా ప్రతినిధి (జనం సాక్షి):**
యువత మత్తుకు దూరంగా ఉండాలని నారాయణపేట సిఐ శివకుమార్ కోరారు. గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో డ్రగ్స్ గంజాయి మద్యానికి బానిస అవుతున్న యువత భవిష్యత్తును కాపాడాలని ప్రగతిశీల యువజన సంఘం ఆధ్వర్యంలో ఆదివారం నారాయణ పేట జిల్లా కేంద్రంలోని టౌన్ పోలీస్ స్టేషన్‌లో సిఐ శివ శంకర్‌చే పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా పివైఎల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దింటి రామకృష్ణ మాట్లాడుతూ పట్టణ ప్రాంతాలతో పాటు గ్రామీణ ప్రాంతా లలో యువ కులను డ్రగ్స్, గంజాయి మద్యం విక్రయాల మూలంగా వాటికి బానిస లుగా మారిన విద్యార్థులు, యువకులు భవిష్యత్‌పై ధ్యాస లేకుండ, జీవితం మీద బాధ్యత సమాజం పట్ల ఏమాత్రం గౌరవం లేకుండా ప్రవర్తన ఉంటుందన్నారు. వాటిని కట్టడి చెయ్యాల్సిన పాలకులు, అధికారులు విచ్చిలవిడిగా అనుమతులు ఇవ్వడం మూలంగా దేశ భవిష్యత్‌ను కాపాడాల్సిన యువతరం నేడు అంధకారంలోకి నెట్టబ డ్డారన్నారు. కుటుంబంపై వారి జీవితాలపై ఏమాత్రం ధ్యాస లేకుండా ప్రజలను బ్రాయబ్రాంతులకు గురిచేయడం వంటి అనేక సంఘట నలు ప్రతిరోజూ దర్శనం ఇస్తున్నాయన్నారు. అందుకని గ్రామీణ పట్టణ ప్రాంతాల్లోని యువతి యువకులు డ్రగ్స్ గంజాయి మద్యం లాంటి చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని కోరారు. వాటి నివారణ కొరకు విద్యార్థి యువకులు పెద్ద ఎత్తున పోరాటం చేయాలని యువత భవిష్యత్తును కాపాడడం కోసం రాష్ట్ర జిల్లా వ్యాప్తంగా యుకులను సమాజం పట్ల గౌరవ మర్యాదలు ఉండేటట్లు చైతన్య కార్యక్రమాలు చేపట్టాలని పిలుపిచ్చారు. వాటి నివారణకై ప్రభుత్వాలు, అధికారులు పర్యవేక్షణ చేయాలని కఠిన చట్టాలు అమలుచేసి వాటిని నియం త్రించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టౌన్ ఎస్సై గాయత్రి, ప్రగతిశీల యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు ప్రతాప్, ప్రధాన కార్యదర్శి సిద్దు, జిల్లా ఉపాధ్యక్షులు సలీం, అంజి, మల్లేష్ సహాయ కార్యదర్శి రాము, మధు, తిరుమలేశ్, కోశాధికారి గణేష్ జిల్లా నాయకులు కృష్ణ, యల్లప్ప, బాల్ రాజ్,శివ, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాస్థాయి యోగాసన పోటీలలో విద్యార్థుల ప్రతిభ




**నాగర్ కర్నూల్ ఆర్సీ, ఆగస్టు 3 (జనంసాక్షి):**
నాగర్ కర్నూల్ జిల్లా యోగాసనా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్తు హైస్కూల్లో నిర్వహించినటువంటి యోగాసనా పోటీలలో విద్యార్థులు అద్భుత ప్రదర్శన కనబరిచి వివిధ రకాల ఈవెంట్లలో విజేత లుగా నిలిచారు. వీరిని ఈ నెల చివరి వారం లో టివైఎస్ఎ నిర్వహిస్తున్నటువంటి రాష్ట్ర స్థాయి యోగాసన పోటీలకి ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ బాదం నరేందర్, యోగా గురువు శివానంద స్వామి, ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్ర మంలో నాగర్ కర్నూల్ జిల్లా యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ ఆర్గనైజర్స్, యోగ టీచర్స్, జడ్జెస్ అయినటువంటి శివప్రసాద్, శంకర్ గౌడ్, శివకుమార్, సునంద, సాగర్, యాదగిరిరావు, ప్రశాంత్ రెడ్డి పాల్గొన్నారు.



# రేషన్ కార్డు లబ్ధిదారుల కల నెరవేర్చిన కాంగ్రెస్ ప్రభుత్వం

**- మాజీ కౌన్సిలర్ పద్మ పరశురామ్**

**వనపర్తి టౌన్ ఆగస్టు 3 జనంసాక్షి**
వనపర్తి జిల్లా కేంద్రంలోని నాల్గోవార్డులో లబ్ధిదారులకు స్థానిక ఎమ్మెల్యే మేఘారెడ్డి సహకారంతో రేషన్ కార్డుల పత్రాలను స్థానిక మాజీ కౌన్సిలర్ పద్మ పరశురామ్ అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత పాలకులకు ప్రజలు ఓట్లు వేసి అవకాశం ఇస్తే 10 సంవత్సరాల్లో వాళ్లే లబ్ధి పొందారు తప్ప ప్రజలకు చేసిందేమీ లేదని, ఎన్నో రోజుల నుండి ఎదురుచూస్తున్న రేషన్ కార్డు లబ్ధిదారుల కలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చిందని స్థానిక మాజీ కౌన్సిలర్ పద్మ పరశురామ్ అన్నారు. వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం పట్టణంలోని నాల్గోవార్డు నర్సింగాయిపల్లిలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన తెల్ల రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి లిమాజి కౌన్సిలర్. పద్మ పరశురామ్ హాజరైయ్యారు. అనంతరం లబ్ధిదారులకు రేషన్ కార్డుల పత్రాలను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి అనునిత్యం ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు పని చేస్తూ ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందేలా కృషి చేస్తున్నారని అన్నారు. రేషన్ కార్డులు రాని వారు సమీప మీ సేవ కేంద్రాల్లో అప్లై చేసుకోవాలని కోరారు. రేషన్ కార్డుల మంజూ రికి కృషి చేసిన ఎమ్మెల్యే. మేఘా రెడ్డి, స్థానిక మాజి కౌన్సిలర్‌కి లబ్ధి దారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు వెంకట స్వామి, కాంగ్రెస్ నాయకులు శేఖర్ రెడ్డి, రేషన్ షాపు డీలర్. రాం రెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకులు నక్క రాములు, మిరియాల వెంకట్ రాములు, బొప్పల రాములు, నక్క మహేష్, కురుమూర్తి, మహేష్, నరసింహ, కడమంచి బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు క్రమశిక్షణతో చదివితే లక్ష్యం చేరువ

**- ఎస్ఐ బి సౌజన్య**

**బెజ్జంకి,ఆగస్టు02,(జనం సాక్షి):**
మండలంలోని బేగంపేట గ్రామంలో జిల్లా పరిషత్ హైస్కూల్, సెయింట్ ఆంటోనీ హైస్కూల్‌లో సందర్శించి విద్యార్థిని విద్యార్థులకు క్రమశిక్షణతో చదివితే మీరు అనుకున్న లక్ష్యం నెరవేరుతుందని ఎస్సై బి సౌజన్య దిశా నిర్దేశం చేశారు. ఉపాధ్యాయుల పట్ల గౌరవప్రదంగా,ఏకాగ్రతతో వారు చెప్పే మంచి లక్ష్యం దిశగా మీరు అడుగులు వేస్తే క్రమశిక్షణతో చదివితే మీ లక్ష్యాలను నెరవేర్చుకోవచ్చని అన్నారు. విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిసలు కావద్దని, తల్లిదండ్రులు మీపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ సమాజానికి మీ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఎస్ఐ బి.సౌజన్య అన్నారు. అనంతరం సీసీ కెమెరాలు ప్రాముఖ్యతను తెలియజేసి జిల్లా పరిషత్ హైస్కూల్ ఆవరణలో సీసీ కెమెరాలు బిగించుకోవాలని తన వంతు సహాయంగా 500 రూపాయలు జడ్పీహెచ్ఎస్ స్కూల్ ఇన్చార్జికి అందించారు.



# స్నేహబంధమూ.. ఎంత మధురమూ..!

◆ మధురమైనది... మరుపురానిది... స్నేహబంధమా ◆ జిల్లాలో ఉత్సాహంగా స్నేహితుల దినోత్సవం

**సంగారెడ్డి ప్రతినిధి, అగుస్టు 3 (జనం సాక్షి)**
'తల్లి, తండ్రి, తోబుట్టువులు, బంధువులు.. వీరందరినీ దేవుడిస్తాడు.. కానీ స్నేహితున్ని మాత్రం నీవే పొందాలి..' 'ఆస్తులు లేనివారు పేదవారు కాదు.. స్నేహితుడు లేనివాడే నిజమైన పేదవాడు'.. ఇవి అక్షర సత్యాలు.. మనకంటూ కష్ట సుఖాలు చెప్పుకోవడానికి, ఒక్క స్నేహితుడు కూడా లేకుంటే అది ముమ్మాటికీనీ తప్పేనని ఒక సినీకవి అన్నారు. స్నేహ మాధుర్యానికి చిన్న-పెద్ద, ఆడ-మగ, కులం-మతం ఉండవని కూడా చెప్పారు. అలా ఎందరో నిరూపిస్తున్నారు. స్నేహితునికి కష్టం వస్తే అండగా నిలిచేవారు కొందరు అయితే, తట్టుకోలేక పోయే వారు మరికొందరు ఉన్నారు. ఎక్కడో పుట్టి.. ఒకచోట చేరే నేస్తులు.. జీవిత కాలం సన్నిహితులు. కష్టసుఖాలు పంచుకుం టారు.. ఆప్యాయత, ఆదరణలు పెంచుకుంటారు. తోడునీడలా నిలుస్తారు.. ఒకే ప్రాణంలా కలిసుం టారు. స్నేహబంధంలోని తీయదనాన్ని వర్ణిం చేందుకు ఎన్ని వాక్యాలైనా సరిపోవు.. ఆ స్నేహ సుగంధాన్ని అనుభవించేందుకు ఎన్ని జన్మలైనా తనివి తీరవు. అమ్మలాంటి ఆదరణ.. నాన్నలాంటి ఆలంబన అందించే స్నేహం మరపురానిది.. మరువలేనిది. మరిచే స్నేహం చేయకు.. చేసిన స్నేహం మరవకు అని బలంగా మననం చేసుకోవాల్సిన మాట. జిల్లా వ్యాప్తంగా ఆదివారం స్నేహితుల దినోత్సవం ఉత్సాహంగా జరుపుకున్నారు. స్నేహ బంధం ప్రాముఖ్యం, ప్రాధాన్యం గురించి తమ మనసులోని మాటలు 'జనం సాక్షి 'తో పంచుకున్నారు జిల్లా లోని కొంత మంది.

**స్నేహం..నేస్తం.. :** తరాలు మారుతున్నా..బాల్యం నుంచి పండుటాకులుగా ఎదిగినా తరగని బంధం.. అను'బంధం' రాతి యుగం నుంచి సాంకేతిక యుగంలో అడుగుపెట్టినా.. ఫేస్ బుక్, వాట్సాప్ , ఇంకెన్నెన్నో వచ్చిపోతున్నా నిజమైన 'హితులు' ఒకరిద్దరే..వారే 'స్నేహితులు' అమ్మతో కొన్నే చెప్పుకోగలం నాన్నతో మరికొన్నే పంచుకోగలం తోబుట్టువులతో ఇంకొన్నింటికే పరిమితం. మనసులోవన్నీ భళ్లున బయటపెట్టేది. ఒక్కరి దగ్గరే.. స్నేహితుడు... స్నేహితురాలు...

### కలం.. కలిపింది.. జర్నలిస్ట్ స్నేహితులు..



కలిసి చదువుకోలేకపోయిన. మండలంలోని వివిధ గ్రామాలలో ఉన్నప్పటికీ జర్నలిస్టులమంతా రోజు ఒకే చోట కలిసేవారం. సుమారు 20 సంవత్సరాలుగా మునిపల్లి మండల జర్నలిస్టులుగా కొనసాగుతూ స్నేహపూర్వకంగా ఉంటున్నాం. ఏమైనా సమస్యలు ఉంటే ఒకరికి ఒకరు సహకరించుకుంటూ స్నేహాన్ని అలాగే కొనసాగిస్తున్నా మని జర్నలిస్టులు మల్లేశం, అంజయ్య, చోటు, భుజంగం, లక్ష్మణ్, ఆంజనేయులు, ఇర్ఫాన్, రహీం, థామస్- నర్సింలు, చెబుతున్నారు.

### రాజకీయ పరంగా గొప్ప స్నేహం..

**- మాజీ జడ్పిటిసి మీనాక్షి, మాజీ ఎంపీపీ శైలజ..**



ఒకే మండలానికి చెందిన వారం అయినప్పటికీ మా ఇద్దరి స్నేహం రాజకీయపరంగా గొప్ప స్నేహంగా మారింది. సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలం ఖమ్మంపల్లి గ్రామానికి చెందిన జడ్పి టిసిగా మీనాక్షి, కంకోల్ గ్రామానికి చెంది న ఎంపీపీగా శైలజ ఇద్దరం స్నేహపూర్వకంగా ప్రజా సమస్యలపై చర్చించుకునే వారం. ఇలా రాజకీయపరంగా మా ఇద్దరి స్నేహం బలపడింది.

### స్నేహం గొప్ప వరం..

**- పట్నం రవితేజ, పసల్వాడి.**



అమ్మ తరువాత అంతటి ఆత్మీయ తను ధ్వనింపజేసే ఏకైక పదం స్నేహం. అమ్మ, నాన్న, అక్క తమ్ముడు, చెల్లి, అన్న తదితర బంధా లన్నీ దేవుడు ఇస్తే.. మన అభిరుచులకు తగ్గ స్నేహితుల్ని ఎంచుకునే అవకాశం మనకు కల్పించాడు. దేవుడిచ్చిన గొప్పవరం స్నేహం.

### ఉనికి కోసం స్నేహాలు వద్దు..

**- శ్రీకాంత్, సంగారెడ్డి.**



వాట్సాప్లో, ఫేస్బుక్కుల్లో షేరింగ్ చేస్తున్న స్నేహ భావం ఆచరణలోనూ చూపించడంలో యువత కొంత తడబడుతున్నారు. కలిసి హల్చల్ చేయడం, ఉత్సాహంగా ఫొటోలు దిగి సామాజిక మాధ్య మ వేదికపై ప్రదర్శించడం తోనే సరిపుచ్చు తున్నారు. ఈ ధోరణిని సమీక్షించుకోవాల్సిన అవసరం ఉంది.

# ప్రభుత్వ ఆసుపత్రిలో టిటి ఇంజక్షన్‌ల కొరత తీర్చాలి

◆ **పుడమి ఫౌండేషన్ చైర్మన్ జె.వెంకటపతి రాజు**




**మక్తల్, ఆగస్టు 03 (జనంసాక్షి)**
ప్రభుత్వ ఆసుపత్రిలో టిటి ఇంజక్షన్‌ల కొరత తీర్చాలని పుడమి ఫౌండేషన్ చైర్మన్ జె.వెంకటపతి రాజు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మక్తల్ ప్రభుత్వ ఆసుపత్రిలో తీవ్రంగా టీటీ ఇంజక్షన్‌ల కొరతా ఉండడం ఆందోళన కలిగిస్తున్నది. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండాల్సిన ఇంజక్షన్లు, మాత్రలు సరిపోయేటట్టు చూసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉన్నది. రాత్రి సమయంలో టిటి ఇంజక్షన్ కోసం వెళితే ఇంజక్షన్లు లేవని తీవ్ర కొరత ఉందని డాక్టర్లు చెప్పడం సహజమైపోయింది. ఇప్పటికైనా వైద్య అధికారులు, ప్రభుత్వ యంత్రాంగం స్పందించి వెంటనే సమస్యను పరిష్కరించాలని కోరారు.

# ఆత్మీయ సమ్మేళనాలతో ఆప్యాయతలను పెంపొందించుకోవచ్చు

**ఆర్యవైశ్య ప్రభుత్వ ఉద్యోగుల అసోసియేషన్ అధ్యక్షులు ఆకుతోట మధుమోహన్**



**నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, ఆగస్టు3(జనంసాక్షి):**
ఉద్యోగ కుటుంబాలలో ఆప్యాయతను పెంచుకోవడంతో పాటు సంస్కృతి సాంప్రదాయాలను నిలబెట్టేందుకు ఆత్మీయ సమ్మేళనాలు ఎంతో దోహదం చేస్తాయని ఆర్యవైశ్య ప్రభుత్వ ఉద్యోగుల అసోసియేషన్ అధ్యక్షులు ఆకుతోట మధుమోహన్ అన్నారు. ఆదివారం స్నేహితుల దినోత్సవాన్ని పురస్కరించుకొని వివిధ ప్రభుత్వ శాఖలలో పనిచేస్తున్న సుమారు 60 మంది కుటుంబ సభ్యులు అసోసియేషన్ ఆధ్వర్యంలో వనపర్తి జిల్లాలోని శ్రీరంగాపూర్ శ్రీ రంగనాథ స్వామి ఆలయ ఆవరణలో ప్రత్యేక పూజలు నిర్వహించేందుకు జిల్లా కేంద్రం నుండి తరలి వెళ్లినట్లు తెలిపారు. స్నేహితుల దినోత్సవం ఆప్యాయతలకు అనుబంధాలకు దోహదం చేస్తుందని స్నేహితుల దినోత్సవాన్ని సంస్కృతి సాంప్రదాయాలకు అనుగుణంగా నిర్వహించుకునేందుకు తమ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే ఆత్మీయ సదస్సుకు జడ్చర్ల గద్వాల మహబూబ్ నగర్ కల్వకుర్తి అచ్చంపేట వనపర్తి నియోజకవర్గాల నుండి ఆర్యవైశ్య ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొంటారని తెలిపారు. కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీవి 6 గ్యారంటీలు 66 మోసాలు

- కాంగ్రెస్ పార్టీ గద్దెనెక్కి రెండు సంవత్సరాలు కావస్తున్న ఏ ఒక పథకం నెరవేర్చలేదు
- రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ భూస్థాపితం చేయడం ఖాయం
- కల్వకుర్తి పట్టణ బిజెపి అధ్యక్షులు గన్నోజు బాబిదేవ్




**కల్వకుర్తి, ఆగస్ట్ 3 (జనం సాక్షి)**
కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజలకు 6 గ్యారెంటీల హామీ ఇచ్చి గద్దెనెక్కిన తర్వాత 66 మోసాలు చేసింది అని కల్వకుర్తి పట్టణ బిజెపి అధ్యక్షులు గన్నోజు బాబిదేవ్ అన్నారు. ఆదివారం భారతీయ జనతా పార్టీ ఆఫీసు కల్వకుర్తిలో ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. కార్యక్రమంలో వారు మాట్లాడుతూ 6 గ్యారెంటీలు 420 హామీల పేరుతో తెలంగాణ ప్రజలకు మోసపూరితమైన హామీలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ గద్దెనెక్కి దాదాపు రెండు సంవత్సరాలు కావస్తున్నా ఏ ఒక్క పథకం కూడా పూర్తిగా అమలు చేయలేదు అని ప్రజల దృష్టి మరల్చడానికి రోజుకొక కొత్త సమస్యను సృష్టించి తాత్సరం చేస్తూ మొద్దు నిద్రలో ఈరాష్ట్రాన్ని పాలిస్తుంది అని అన్నారు. ప్రజలను మభ్యపెడుతున్న సంగతి ప్రజలు గమనిస్తున్నారని కాబట్టి త్వరలోనే తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి భూస్థాపితం తప్పదని అన్నారు.కాంగ్రెస్ పార్టీ మెడలు వంచి ఆరు గ్యారెంటీలను అమలు చేసేలా రాబోయే కాలంలో కార్యక్రమాలు నిర్వహిస్తామని అందులో భాగంగా మాజీ జాతీయ బీసీ కమిషన్ మెంబర్ తల్లోజు ఆచారి ముఖ్యఅతిథిగా ఈనెల 6వ తారీకు బుధవారం ఉదయం 10 గంటలకు పాలమూరు చౌరస్తా అంబేద్కర్ విగ్రహం నుంచి అర్హులైన లబ్ధిదారులతో శివాజీ చౌక్ వరకు భారీ ర్యాలీ ఉంటుంది తదనంతరం బహిరంగ సభ ఉంటుంది అన్నారు. కావున పట్టణ మరియు మండల ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి ర్యాలీని విజయవంతం చేయగలరని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇంచార్జ్ బండెల రామచంద్రారెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ దుర్గాప్రసాద్, బిజెపి సీనియర్ నాయకులు గుర్రాల రాంభూపాల్ రెడ్డి, నీరు కంటి రాఘవేందర్ గౌడ్, నరెడ్ల శేఖర్ రెడ్డి, బోడ నరసింహ, పెద్దారి విజయ్,చందు ముదిరాజ్, రహమతుల్లా, తదితరులు పాల్గొన్నారు.

## ఆసరా పింఛన్ పెంపు ఏమైంది

**- బిఆర్ఎస్ నాయకుడు మ్యాకల్ భీమ్**

**కృష్ణ, ఆగస్టు 3 (జనం సాక్షి):** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలో ఇచ్చిన ఆసరా పింఛన్ నాలుగు వెలు ఏమైందని బిఆర్ ఎస్ కృష్ణ మండల యువ నాయకుడు మ్యాకల్ భీమ్ ఒక ప్రకటనలో ప్రశ్నించారు. అధికారంలోకి రావడం కోసం 2 వేల ఆసరా ఫించన్ 4 వెలు చేస్తామని హామీ ఇచ్చి కాంగ్రెస్ మోసం చేసిందనీ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చి 18 నెలలు గడుస్తున్నా ఇంతవరకు పింఛన్‌లను నాలుగు వేలను పెంచక పోవడం ఏంటని ప్రశ్నించారు. పింఛన్ పెంపు కోసం రాష్ట్రంలో వయో వృద్దులు ఎంత గానో ఎదురు చూస్తున్నారనీ అన్నారు. ప్రభుత్వం చొరవ తీసుకుని ఎన్నికల హామీలో ఇచ్చిన మాట ప్రకారం వెంటనే ఆసరా పింఛాన్ లను 4వేలకు పెంచాలనీ డిమాండ్ చేశారు.

## హుస్నాబాద్ క్రికెట్ క్లబ్ (హెచ్ సిసి) ఆధ్వర్యంలో వన్ డే ఫ్రెండ్షిప్ క్రికెట్ మ్యాచ్





**హుస్నాబాద్, ఆగస్ట్ 03 (జనంసాక్షి)**
హుస్నాబాద్ క్రికెట్ క్లబ్ (హెచ్‌సిసి) ఆధ్వర్యంలో ఆదివారం వన్ డే ఫ్రెండ్షిప్ క్రికెట్ మ్యాచ్ నిర్వహించారు. ఈ ఫ్రెండ్షిప్ క్రికెట్ మ్యాచ్‌లో సీనియర్, జూనియర్ జట్లు పాల్గొన్నాయి. హుస్నాబాద్ ఎస్సై లక్ష్మారెడ్డి టాస్ వేసి మ్యాచ్‌ను ప్రారంభించారు. మ్యాచ్ లో జూనియర్ జట్టు విజేతగా నిలువగా సీనియర్ జట్టు రన్నర్ ఆఫ్‌గా నిలిచింది. స్నేహితుల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన మ్యాచ్‌లో ఇరు జట్లు స్నేహపూర్వకంగా ఆహ్లాదంగా ఆడారు. గెలుపోటములు కాకుండా కేవలం ఫ్రెండ్షిప్ మ్యాచ్ మాత్రమే నిర్వహించడం జరిగిందని నిర్వాహకులు తెలిపారు. ఈ ఫ్రెండ్షిప్ డే మ్యాచ్ నిర్వాహకులు దొడ్ల శ్రీధర్ రెడ్డి,కవ్వ శ్రవణ్, దిలీప్ ఎగురి రవీందర్ రెడ్డి, శ్రీకాంత్, వంశీ అంపైర్లుగా జాల శ్రీనివాస్, మహేష్, కామెంటార్‌గా శేఖర్ నిర్వహించారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు మోసాలు

**జడ్పీ మాజీ చైర్మన్ ఆర్ లోకనాథ్ రెడ్డి**

**వనపర్తి బ్యూరో ఆగస్టు 3 జనంసాక్షి**
కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పిన 6 గ్యారెంటీలు, ఆరు మోసాలని,వనపర్తి జడ్పీ మాజీ చైర్మన్ ఆర్ లోకనాథ్ రెడ్డి ఎద్దేవా చేశారు. ఆదివారం వనపర్తి పట్టణ కేంద్రంలో 20వ వార్డు బిజెపి పట్టణ అధ్యక్షులు రాజశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో బిజెపి కేంద్ర ప్రభుత్వం 11 ఏళ్ల పాలనలో సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పిన 6 గ్యారెంటీలు కావు,ఆరు మోసాలని, కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో మత విద్వేషాలు పెంచింది పోషిస్తుందన్నారు. ముస్లింల ఓట్ల రాజకీయం కోసమే వాడుకున్నదే తప్ప ముస్లింలకు న్యాయం చేసింది ఏనాడూ లేదన్నారు. బిజెపి ప్రభుత్వం అటల్ బిహారీ వాజ్పేయి హయాంలో మైనార్టీ రాష్ట్రపతిని ఏపీజే అబ్దుల్ కలాం చేసిన ఘనత బిజెపిదే అని గుర్తు చేశారు.ట్రిపుల్ తలక్ తో మహిళల న్యాయస్థానం ద్వారా రక్షణ అండగా బిజెపి నిలిచిందన్నారు.భారత ప్రధాని నరేంద్ర మోడీ వక్స్ బోర్డ్ బిల్లులో లోపాలను సవరింవచారని, గతంలో ఉన్న కొందరు మత పెద్దలు వోక్స్ బోర్డ్ భూములు పేద ముస్లింలకు పంచిపెట్టకుండా,అక్రమ ఆస్తులు సంపాదించుకున్నారు.వోక్స్ బోర్డ్ చట్టం ద్వారా ఉన్న ఆస్తులను ముస్లిం పేదలకు విద్యా, వైద్య, సంక్షేమం కొరకు ప్రజలకు ఉపయోగపడే విధంగా బిజెపి కేంద్ర ప్రభుత్వం భారత ప్రధాని నరేంద్ర మోడీ చేశారన్నారు. కేంద్ర మైనార్టీ కార్పొరేషన్ ద్వారా బిజెపి ప్రభుత్వం నిధులను కేటాయించడం జరిగిందని తెలిపారు. బిజెపి ఇంటింటా ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్మన్ లోకనాథ్ రెడ్డి బిజెపి ఓబిసి మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీశైలం, బీజేపీ నేతలు పాల్గొన్నారు.




## పొదుపు సంఘంలోని పొదుపులు నామినీకి అందజేత



**బెజ్జంకి,ఆగస్టు03,(జనం సాక్షి):** మండల కేంద్రంలో లక్ష్మీ నరసింహ స్వామి పురుషుల పొదుపు సంఘం సభ్యుడు న్యాత మల్లేశం ఇటీవల మరణించగా ఆదివారం సిద్దిపేట సమితి అధ్యక్షుడు లకిడి చంద్ర రెడ్డి,బెజ్జంకి పురుషుల పొదుపు సంఘం అధ్యక్షుడు బొనగాం రమేష్ ఆధ్వర్యంలో న్యాత మల్లేశం నియమిత పొదుపు రూ.11800, బోనస్ రూ.2365, అభయ నిధి రూ.10,000, క్లెయిమ్ వన్, టు రూ.70000 మొత్తం కలిపి 94 వేల 406 రూపాయలు నగదు రూపంలో నామినిగా ఉన్న భార్య న్యాత శ్యామల కు అందించారు. బెజ్జంకి పురుషుల పొదుపు సంఘం ఉపాధ్యక్షులు బుర్ర కిషన్,పాలకవర్గ సభ్యులు సంఘ రవి,శీలం వెంకటేష్, దుమాల మహేష్,వాసిమల్ల రమేష్,తాటి చెట్టు భూమయ్య,వడ్లూరి మల్లేశం, బోనగిరి లింగయ్య,వడ్లూరు శ్రీనివాస్,జంగిటి భీమయ్య,శీలం వెంకటేష్, సంఘం ఘనకుడు చిలుముల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్నేహితుల దినోత్సవం

**నారాయణపేట జిల్లా అధ్యక్షుడు (జనం సాక్షి):**
నారాయణపేట జిల్లా కేంద్రంలో ఆదివారం స్నేహితుల దినోత్సవం సందర్భంగా స్నేహ మిత్ర మండలి ఆధ్వ ర్యంలో స్నేహితుల దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మిత్రులందరూ ఒకచోట చేరుకుని సంబరాలు జరుపుకున్నారు. మిఠాయిలు తినిపించుకుని ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపు కున్నారు. మిత్ర మండలి ద్వారా ప్రజలకు ఉపయోగపడే రక్తదానం, ఇతర సేవా కార్యక్రమాలను విస్తృతం చేయాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో మిత్ర మండలి అధ్యక్షుడు డాక్టర్ మదన్ మోహన్ రెడ్డి,సభ్యులు డి.మల్లేష్, సిద్ది వెంకట్ రాములు, మిర్చి వెంకటయ్య, గుత్తి రమేష్, సై దప్ప, వకిల్ ప్రశాంత్,గోపాల కృష్ణ,రాము లైబ్రరీ,బాలకిషన్,బాస్ తదితరులు పాల్గొన్నారు.



## హుస్నాబాద్ డివిజన్ ఫోటో, వీడియో గ్రాఫర్స్ యూనియన్ ఎన్నికలు



**హుస్నాబాద్, ఆగస్ట్ 03 (జనంసాక్షి)**
హుస్నాబాద్ డివిజన్ ఫోటో మరియు వీడియో గ్రాఫర్స్ యూనియన్ ఎన్నికలు గౌరవ సలహాదారులు తాడూరి సురేష్ మరియు గూళ్ల రవికుమార్ ఆధ్వర్యంలో హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో ఆదివారం నిర్వహించారు. ఈ మేరకు ఎన్నికలలో అధ్యక్షులుగా ముక్కెర రాజు యాదవ్, ప్రధాన కార్యదర్శిగా బైరగోని రాము, కోశాధి కారిగా కొడ ముంజ రాజ్ కుమార్,ఉపాధ్యక్షులుగా ముక్కెర శ్రీనివాస్ యాదవ్,సహాయ కార్యదర్శిగా బోయిని సంపతి, ప్రచార కార్యదర్శిగా పచ్చిమట్ల శ్రీకాంత్‌లను ఎన్నుకున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు.

## నేటి స్నేహ బంధానికి ఆదర్శంగా నిలుస్తున్న పూర్వ విద్యార్థులు



**హుస్నాబాద్, ఆగస్ట్ 03 (జనంసాక్షి)**
హుస్నాబాద్ పట్టణంలో 1987-88 బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థులు ప్రపంచ స్నేహితుల దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించుకున్నారు. గత 15 సంవత్సరం నుండి వివిధ ప్రాంతాల నుండి అందరు స్నేహితులు ఓకే చోట చేరి ప్రతి సంవత్సరము స్నేహితుల దినోత్సవం జరుపుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కమర్షియల్ ట్యాక్స్ జాయింట్ కమిషనర్ తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్,మాజీ ఎంపీపీ ఆకుల వెంకట్, టిఆర్టిఎఫ్ జిల్లా అధ్యక్షులు గంగిశెట్టి మహేందర్, ఏఎంసి మాజీ డైరెక్టర్లు అయిత శ్రీధర్, వడ్డేపల్లి వెంకటరమణ,సీనియర్ జర్నలిస్టులు రామకృష్ణ, బూట్ల శ్రీనివాస్ మరియు మిత్రులు ఆదర్శ మాజీ రైతులు గుర్రాల సంజీవరెడ్డి, రెక్కల రాజిరెడ్డి,ప్రముఖ వ్యాపారవేత్త బండారి రామనారాయణ,జెట్టి వెంకట్ స్వామి చొక్కాచారి, శ్రీనివాసరావు పాల్గొన్నారు.




# ఎమ్మెల్యే సహకారంతో మంచినీటి బోరు ఏర్పాటు

**ఊర్కొండ ఆగస్టు 03, (జనం సాక్షి)**
మండలంలోని ఊర్కొండ పేటలో గ్రామ ప్రజల దహార్తి తీర్చడానికి జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి సంప్రదించగా వెంటనే స్పందించి బోరు బావి తవ్వడానికి మోటారు కోసం నిధులు మంజూరు చేయడం సంతోషదాయకమని గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలియజేశారు. కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ జడ్చర్ల నియోజకవర్గంలో ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని, ఎక్కడ సమస్య ఉన్న వెంటనే పరిష్కార దిశగా ఎమ్మెల్యే పనిచేస్తున్నాడని, ప్రజల సేవ చేయడమే తన జీవిత లక్ష్యం అంటూ నిత్యం ప్రజల్లో ఉంటూ వారి సమస్యలను తన సమస్యలుగా భావించి పరిష్కరించడమే లక్ష్యంగా పెట్టుకొని జడ్చర్ల నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడుపుతున్నారని సందర్భంగా ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వహీదోద్దిన్, మాజీ యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మనోహర్ రెడ్డి, ఆంజనేయ స్వామి పాలకమండలి సభ్యులు మొండేళ్ల రమేష్, మొండేళ్ల కృష్ణ, మాజీ ఉప సర్పంచ్ పాపయ్య గౌడ్, కాటమోని జంగయ్య, పర్వతాలు తదితరులు ఉన్నారు.

# ఆర్టీసీలో ఉత్తమ మెకానిక్ సేవలు అందించిన ప్రభాకర్ రెడ్డి

**- రాజనగరం రాజేష్**

**వనపర్తి/కొత్తకోట టౌన్ ఆగస్టు 3 జనంసాక్షి**
మహబూబ్ నగర్ రీజియన్‌లోని వివిధ డిపోలలో మెకానిక్‌గా ఉత్తమ సేవలందించి ఆర్టీసీలో ఉత్తమ మెకానిక్‌గా అవార్డులు అందుకుని రిటైర్మెంట్ అవుతున్న సందర్భంగా రాజనగరం రాజేష్ మాట్లాడుతూ ఈగపూరి ప్రభాకర్ రెడ్డి ఆర్టీసీలో మెకానికల్‌గా ఎన్నో సేవలు అందించి పదవి విరమణ పొందుతున్న సందర్భంగా ఆయనకు హార్థిక శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర రోడ్డు రవాణ సంస్థ అభివృద్ధికి సేవలు అందించి ఉత్తమ మెకానిక్ గా ఆర్టీసీ ఎం డి సజ్జనర్ ద్వార ఉత్తమ అవార్డు పొందడం జరిగింది. ఆయన సేవలు రీజియన్‌లోని అనేక డిపోలలో 34 సంవత్సరాలు ఆర్టీసీలో మెకానిక్‌గా సేవలు అందించి ప్రజా రవాణాకు ఎంతో కృషి చేసి ప్రస్తుతం వనపర్తి డిపో నందు మెకానిక్ గా పదవి విరమణ పొందుతున్న ఈగపూరి ప్రభాకర్ రెడ్డికి వనపర్తి డిపోలోని కార్మికులు మిత్రులు శ్రేయోభిలాషులు కుటుంబ సభ్యులు వారి సేవలను కొనియాడుతూ వారి సేవలు ఆర్టీసీలో చిరస్మరణీయమని తోటి కార్మికులతో స్నేహపూర్వకంగా ఉంటూ మెకానిక్‌గా ఎన్నో సేవలను అందించి నేడు వారు ఉద్యోగ రీత్యా వారి యొక్క పదవి విరమణ ఆర్టీసీ సంస్థకు తీరని లోటుగా వారి సేవలను గుర్తు చేసుకుని వారు ఉద్యోగ విరమణ తర్వాత మిగిలిన కాలాన్ని సుఖ సంతోషలతో కుటుంబ సభ్యులతో గడుపుతూ ఆయురారోగ్యాలతో మెలగాలని వారు శేషజీవితంలో సంతోషాన్ని పొందుతూ సామాజిక కార్యక్రమాలలో భాగస్వామ్యం అయ్యి సమాజాభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్టిసి కార్మికులు కండక్టర్లు డ్రైవర్లు గ్యారేజీ సిబ్బంది మెకానిక్ లు తదితరులు బంధుమిత్రులు కుటుంబ సభ్యులు శ్రేయోభిలాషులు వారి మిత్రబృందం పాల్గొన్నారు.



# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

## ప్రజా సంఘాల నాయకులు





**వీపనగండ్ల, ఆగస్టు 4 (జనం సాక్షి)**
కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలు అమలు చేయాలని ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం నాడు ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో వీపనగండ్ల మండల కేంద్రంలో కామ్రేడ్ నరసింహ భవన్ దగ్గర జనరల్ బాడీ సమావేశం సిఐటియు మండల కో కన్వీనర్ ఆశన్న అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షులు డి. బాల్ రెడ్డి, యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రవి ప్రసాద్ గౌడ్, డి కృష్ణయ్య, జెవివి రాష్ట్ర సహాయ కార్యదర్శి జితేందర్, కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణ,ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆది మాట్లాడుతూ వీపనగండ్ల గ్రామంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రానున్న రోజుల్లో ప్రజల దగ్గరికి వెళ్లి సర్వేలు నిర్వహించి ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజలను సమీకరించి ఆందోళనలో పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని మాట ఇచ్చారని గుర్తు చేశారు. నేటికీ నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో వైఫల్యం చెందిందన్నారు. రైతులకు కనీస మద్దతు ధరలు చట్టం చేస్తామని చెప్పిన నేటికి అమలు కాలేదు,ఉద్యోగస్తులకు పదవీ విరమణ ఫలాలు ఇవ్వడంలో వైపల్యం చెందుతుంది. ఉపాధి హామీ కూలీలకు పని దినాలు పెంచి కూలి రేట్లు పెంచాలని డిమాండ్ చేశారు. నూతన విద్యా విధానానికి వ్యతిరేకంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. మహిళలకు సమాన హక్కుల కోసం పోరాటం చేయాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం రానున్న రోజుల్లో ఆందోళన పోరాటాలు నిర్వహించాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో,యుటిఎఫ్ పానగల్ మండల ప్రధాన కార్యదర్శి డి.రాముడు, ప్రజా సంఘాల నాయకులు చిన్న రాములు, మురళి, ఈశ్వర్, సిహెచ్.వెంకటయ్య, వెంకటేశ్వర్లు గౌడ్, సూర్యనారాయణ,రామకృష్ణ,లక్ష్మణ్,నవీన్,రాముడు, రామన్ గౌడ్,జానీ,శరత్, రేణుక, మంజుల,మాధవి,శ్రీనివాసులు,ప్రభు టైలర్ వెంకటయ్య, రాంబాబు పాల్గొన్నారు.

# బహిరంగ మార్కెట్ ధర కనుగుణంగా పరిహారం అందించాలి




**మక్తల్, ఆగస్టు 03 (జనంసాక్షి)**
నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకం భూనిర్వాసితులకు బహిరంగ మార్కెట్ ధర కనుగుణంగా పరిహారం అందివ్వాలని భూనిర్వాసితులు కోరారు. ఈ సందర్భంగా మక్తల్ పట్టణంలోని అంబేద్కర్ చౌక్ లో రాస్తారోకో నిర్వహించారు. అనంతరం భూ నిర్వాసితుల సంఘం పుంజనూరు ఆంజనేయులు, సి ఆర్ గోవింద్ మాట్లాడుతూ గత 20 రోజులుగా భూ నిర్వాసితులు జిల్లా కేంద్రంలో రిలే దీక్షలు చేస్తున్న జిల్లా కలెక్టరేట్ ముట్టడి చేసిన ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తున్నాదని భూ నిర్వాసితుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని విమర్శించారు. ప్రభుత్వం ఇట్లానే మొండి వైఖరితో ఉంటే భవిష్యత్తులో భూ నిర్వాసితులు ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తారని హెచ్చరించారు. ప్రభుత్వం ఇస్తామన్న ఎకరంకు పరిహారము 14 లక్షల రూపాయలు ఆమోదయోగ్యం కాదని ఆ డబ్బుతో మరో వంక భూమి కొనే పరిస్థితి లేదని అన్నారు. ప్రాజెక్టులకు భూములు ఇస్తున్న భూనిర్వాసితులకు అన్యాయం చేయొద్దని హితవు పలికారు. ప్రాజెక్టు కోసం తమ భూములను అప్పగిస్తున్న రైతులను కన్నీళ్లకు గురి చేయవద్దని వారిని శాశ్వత వలసదారులుగా తయారు చేయొద్దని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మార్కెట్ ధర నిర్ణయించెందుకు న్యాయ కమిషన్ ఏర్పాటు చేయాలని బేసిక్ ధర ప్రకారం 2013 షేకరన చట్టాన్ని అమలు చేసి భూ నిర్వాసితులను ఆదుకోవాలని కోరారు. ఈ రాస్తారోకో కార్యక్రమంలో భూ నిర్వాసితుల సంఘం జిల్లా కార్యదర్శి కేశవ్ గౌడ్ రవీందర్ రెడ్డి, నాయకులు ఆంజనేయులు, భూనిర్వసితుల గ్రామ నాయకులు హనుమంతు, భూ నిర్వాసితుల సంఘం నాయకులు నరసింహులు, కృష్ణ, మాల గజలప్ప, జిలాని, నారాయణ గౌడ్ సత్యనారాయణ గౌడ్, అంజప్ప, బొంబాయి సోమన్న, అశోక్ గౌడ్, పెద్ద తమ్ము, సోమన్న, రాజు, వెంకట్ రెడ్డి, బుచ్చన్న తదితరులు పాల్గొన్నారు.

# న్యాయమైన పరిహారం ఇవ్వాలి

## బిజెపి నేత నామాజీ

**నారాయణపేట జిల్లా ప్రతినిధి (జనం సాక్షి):**
నారాయణపేట బికొడంగల్ ఎత్తిపోతల పథకం లో భూములు కోల్పోయిన రైతులకు న్యాయమైన పరిహారం ఇవ్వాలని లేకపోతే న్యాయ పోరాటం చేస్తామని బిజెపి రాష్ట్ర సీనియర్ నేత నాగురావు నామాజీ స్పష్టం చేశారు. ఆదివారం పెరపళ్ల గ్రామానికి చెందిన 69జి ఓ ఎత్తిపోతల పథకం భూసేకరణ నష్టపరిహారంకై బాధితులు బీజేపీ రాష్ట్ర క్రమశిక్షణ సంఘం సభ్యులు నాగురావు నామాజీనీ ఆదివారం నారాయణపేట లోని ఆయన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా నాగురావు నామాజీ మాట్లాడుతు రాష్ట్ర ప్రభుత్వం ముఖ్య మంత్రి రైతుల పరిహారం విషయంలో ద్వంద్వ వైఖరి అవలంబిస్తున్నారనీ అన్నారు. ఉమ్మడి జిల్లాలోని లగచర్లలో ఫార్మా కంపెనీ కోసం భూములు సేకరించి అక్కడ ఎకరాకు 23 లక్షల పరిహారం ఇచ్చి నారాయణపేటలో మాత్రం శాశ్వత సాగునీటి సమస్య పరిష్కారం కోసం రైతులు భూములు ఇవ్వడానికి ముందుకు వస్తుంటే ప్రభుత్వం మాత్రం అరకొరగా ఎకరాకు 14 లక్షల పరిహారం ఇవ్వడం ఏమాత్రం సమం జసం కాదనీ అన్నారు. న్యాయమైన పరిహారం ఇచ్చి ఇంట్లో ఒకరికి ఉద్యోగం ఇచ్చి రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే ఎత్తిపోతల పనులకు ఆటంకం జరగకుండానే న్యాయ పోరాటం చేస్తామని అన్నారు. అందరికీ సమాన నష్టపరిహారం అందేలా తోడ్పడుతానని



రైతులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ లీగల్ సెల్ నాయకులు నందు నామాజి బికేఎస్ నాయకుడు మల్లప్పా ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇండ్లు లేని పేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

## మక్తల్ టౌన్‌లో రూ. 15 కోట్లతో 300 ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు



**మక్తల్, ఆగస్టు 03 (జనంసాక్షి)**
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి వాకిటి శ్రీహరి ఆధ్వర్యంలో మఖ్తల్ నియోజకవర్గ వ్యాప్తంగా ఇండ్లు లేని నిరుపేదలకు దాదాపు 3500 ఇందిరమ్మ ఇండ్లు కేటాయించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని పలువురు లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. మక్తల్ పట్టణంలో 15 కోట్ల రూపాయలతో 300 ఇందిరమ్మ ఇండ్లను కేటాయించగా ఇప్పటికే పలుచోట్ల బేస్ మెంట్ పూర్తి చేసుకున్న లబ్ధిదారులకు తొలి విడతలో భాగంగా లక్ష రూపాయలు వారి అకౌంట్లలో జమ అయ్యాయి. ఆదివారం ఫస్ట్ వార్డు వినాయక నగర్ లోని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ ఏ రవికుమార్ ఆధ్వర్యంలో ఇతర నాయకులు కలిసి లక్ష రూపాయలు జమ అయిన వారిని కలవగా లబ్ధిదారులు పట్టరాని సంతోషం వ్యక్తం చేస్తూ సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి వాకిటి శ్రీహరి లకు తాము జీవితాంతం రుణపడి ఉంటామని తెలిపారు. ముఖ్యంగా మక్తల్ పట్టణవాసి, స్థానికుడైన మంత్రి వాకిటి శ్రీహరి ప్రత్యేక చొరవతోనే మక్తల్ పట్టణంలో 300 ఇందిరమ్మ ఇండ్లు, నియోజకవర్గ వ్యాప్తంగా 3,500 ఇందిరమ్మ ఇండ్లను కేటాయించడం జరిగిందని, వాకిటి శ్రీహరి చూపిన చొరవకు తాము జీవితాంతం ఎంత సేవ చేసినా ఆయన రుణం తీర్చుకోలేమని లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో పదేళ్లపాటు తాము పూరి గుడిసెల్లో ఎండకు ఎండుతూ వానకు తడుస్తూ గడిపామని, తమకు డబల్ బెడ్ రూమ్ కేటాయిస్తామని పదేళ్లపాటు ఆశ చూపించి, చివరకు మొండి చేయి చూపారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత స్థానికుడు, మంత్రి వాకిటి శ్రీహరి చొరవతో తమకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా, తొలి విడతలో భాగంగా లక్ష రూపాయలు తమ అకౌంట్లలో జమ అయ్యాయని ఆనందం వ్యక్తం చేశారు. ప్రతిపక్షాలు అనవసరంగా ఇందిరమ్మ ఇండ్లపై లేనిపోని ఆరోపణలు చేస్తూ, బురదజల్లే ప్రయత్నం చేస్తున్నాయని కాంగ్రెస్ నాయకులు అన్నారు. బిల్లులు మంజూరు కావని, ఇండ్లు కట్టుకొని అప్పుల పాలు కావద్దని లబ్ధిదారులను మభ్యపెడుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. అలాంటి వారి మాటలు నమ్మి మోసపోవద్దని నూటికి నూరు శాతం కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇంటికి 5 లక్షల రూపాయలు విడతల వారీగా తప్పకుండా మంజూరు చేస్తుందని, ఇందుకు నిదర్శనమే తొలి విడతలో లక్ష రూపాయలు జమ చేశామని అన్నారు. త్వరితగతిన ఇల్లు పూర్తి చేసుకున్న వారికి వెంటనే బిల్లులు మంజూరు చేస్తామని భరోసా ఇచ్చారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరు తో మరోసారి కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల పక్షపాతమని, పేదల సంక్షేమానికి కాంగ్రెస్ అధిక ప్రాధాన్యత ఇస్తుందని రుజువైందని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు గొల్లపల్లి నారాయణ, చంద్రశేఖర్ గౌడ్, విశ్వనాథ్, అబ్దుల్ రెహమాన్, ఫయాజ్, బోయ వెంకటేష్, మిస్కిన్ నాగరాజు, బహదూర్, శేఖర్, కల్లూరి గోవర్ధన్, భాస్కర్, అఫ్రోజ్, ఈసరి రమేష్, దండు ఆనంద్, వెంకట్ రెడ్డి, రాము, శ్రీనివాసులు పాల్గొన్నారు.

# నేటి నుండి శ్రీ ఉమామహేశ్వరాలం వార్షిక ఉత్సవాలు

## నేడు శ్రీ ఉమామహేశ్వరాలంలో లక్ష బిల్వార్చన

**మక్తల్, ఆగస్టు 3 (జనంసాక్షి)**
మక్తల్ పట్టణంలోని ఆజాద్ నగర్‌లో వెలిసిన శ్రీ ఉమామహేశ్వరాలయం వార్షిక ఉత్సవాలు ఈనెల 4 నుండి ప్రారంభం కానున్నాయి. వార్షికోత్సవ వేడుక కోసం ఆలయాన్ని రంగురంగుల విద్యుత్ దీపాలతో ఆలయ కమిటీ సభ్యులు సర్వంగ సుందరంగా ముస్తాబు చేశారు. రెండు రోజుల పాటు జరిగే 13వ వార్షిక ఉత్సవాల్లో భాగంగా ఈనెల 4న సోమవారం రోజు శ్రీ ఉమా మహేశ్వరులకు లక్ష బిల్వార్చన కార్యక్రమం జరగనుంది. ఆలయ వార్షిక ఉత్సవాల్లో భాగంగా తెల్లవారుజామున 4:30 గంటలకు ఆలయ అర్చకులు సిద్దిరామయ్య స్వామి ఆధ్వర్యంలో మహాన్యాస రుద్రాభిషేకం వైభవంగా నిర్వహించడం జరుగుతుంది. అనంతరం కలశస్థాపన, గణపతి పూజ, సుబ్రహ్మణ్య స్వామి పూజ, నాగ దేవతల పూజ, సకల దేవతల పూజా కార్యక్రమం ఉంటుందని ఆలయ కమిటీ సభ్యులు బి.ఆంజనేయులు సూర్య, చిన్న కృష్ణయ్య, పోలెపల్లి అనంత కుమార్, బి.శ్రీనివాసులు తెలిపారు. ఉదయం 7:30 గంటలకు భగవధ్వజారోహణంతో వార్షిక ఉత్సవాలు లక్షబిల్వార్చన కార్యక్రమానికి అంకురార్పణ జరిగుతుంది. తదుపరి మహిళలచే అమ్మవారికి సామూహిక కుంకుమార్చన నిర్వహించబడుతుంది.



ఐదు నా మొగులవరం రోజు స్వామివారికి మహా రుద్రాభిషేకం విశేష పూజా కార్యక్రమాలు ఉంటాయని వారు తెలిపారు. భక్తుల ఇలవేల్పు శ్రీ ఉమా మహేశ్వర స్వామి వారి వార్షిక ఉత్సవాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాల్సిందిగా ఆలయం కమిటీ సభ్యులు విజ్ఞప్తి చేశారు. లక్ష బిల్వర్చణ కార్యక్రమం అనంతరం భక్తులకు బికేఆర్ ఫౌండేషన్ చైర్మన్ గవినోళ్ళ బాలకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించబడుతుందని వారు తెలిపారు. లక్చ బిల్వార్చణ అన్నదాన కార్యక్రమాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారికి కృపకు పాత్రులు కావాల్సిందిగా వారు కోరారు.

## టియుడబ్ల్యూజే సమావేశంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కృష్ణయ్య

**వీపనగండ్ల, ఆగస్టు 3 (జనం సాక్షి)**
వీపనగండ్ల మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ముంత కృష్ణయ్య యాదవ్, జిల్లా టియుడబ్ల్యూజే (ఐజెయు) ప్రచార కార్యదర్శి నటరాజ్ కొత్తకోట పట్టణంలో జరిగిన నూతన జిల్లా కార్యవర్గ ప్రథమ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విలేకరుల సంక్షేమం కోసం డబల్ బెడ్ రూమ్ ఇండ్లు త్వరగా ఇవ్వాలని, అక్రిడేషన్ కార్డులు పొడిగించకుండా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నూతన అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలని అన్నారు. విలేకరుల పిల్లల చదువు కోసం కార్పొరేట్ పాఠశాలలో ఉచిత విద్య అందించాలని, అదేవిధంగా హెల్త్ కార్డులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మధు గౌడ్, టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు డి మాధవరావు,కార్యదర్శి రాజు, జిల్లా కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## రైలు పట్టాల మధ్య గుర్తు తెలియని వ్యక్తి మృతి



**కృష్ణ, ఆగస్టు 3 (జనం సాక్షి):** కృష్ణ బ్రిడ్జి సమీపంలో శనివారం రాత్రి 10:30 గంటలకు ముందు కెఎం నెంబర్ 588/27 ఎగువ రైలు పట్టాల మధ్యలో అందాజు 50 సంవత్సరాల వయసుగల ఒక గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందాడని రైల్వే పోలీసులు తెలిపారు. ఆ వ్యక్తి మెరూన్,తెలుపు,బ్లూ పింక్ కలిసి ఉన్న చొక్కా ధరించి ,తెలుపు రంగు పాంట్ ఉన్నదని తెలిపారు. ఇతని వద్ద అడ్రస్ ఆధారాలు ఏమీ లేవనీ తెలిపారు. పోస్టుమార్టం కొరకు మహబూబ్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి తరలించారని తెలిపారు. ఈ వ్యక్తి గురించి ఆచూకీ తెలిసినవారు మహబూబ్ న ఎస్పై నీ 8712658597 ఆర్‌ఎచ్‌సిపి.నెంబర్ 9573561549 సంప్రదించాలని తెలిపారు.

# ఫీల్డ్ అసిస్టెంట్లకు గుడ్ న్యూస్ చెప్పిన ప్రభుత్వంకు కృతజ్ఞతలు

- ఐఎన్‌టియుసి ఫీల్డ్ అసిస్టెంట్ రాష్ట్ర కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు
- ఐఎన్‌టియుసి ఫీల్డ్ అసిస్టెంట్‌ల రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పాలాది పరశురాములు

**కల్వకుర్తి ఆగస్ట్ 3 (జనం సాక్షి)**





ఫీల్డ్ అసిస్టెంట్లకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పిన సందర్భంగా ఫీల్డ్ అసిస్టెంట్లు ప్రభుత్వానికి ఐఎన్‌టియుసి ఫీల్డ్ అసిస్టెంట్ రాష్ట్ర కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు, ఐఎన్‌టియుసి ఫీల్డ్ అసిస్టెంట్‌ల రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పాలాది పరశురాములు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ప్రజాపాలన ప్రజల ప్రభుత్వం లో ప్రజలతో మమేకమైన ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్ల జీవితాలలో ఈ ప్రభుత్వం వెలుగులు నింపుతున్నందున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికీ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకి పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్కకి, తెలంగాణ రాష్ట్ర క్యాబినెట్ మినిస్టర్లకు ఫీల్డ్ అసిస్టెంట్ల రాష్ట్ర కార్యదర్శి చల్ల వెంకటేశ్వర్లు సంయుక్త కార్యదర్శి పాలాదేవి పరుశురాములు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. గత ప్రభుత్వం తెచ్చిన సర్క్యూల్ నెంబర్ 4779ను పూర్తిగా రద్దు చేయుట ఫీల్డ్ అసిస్టెంట్లకు హెల్త్ కార్డులు మంజూరు చేయుట విధి నిర్వహణలో చనిపోయిన ఫీల్డ్ అసిస్టెంట్లకు పది లక్షల ఎక్స్గ్రేషియా ఇచ్చుట ఫీల్డ్ అసిస్టెంట్లు హాజరు నమోదు చేయుట కొరకు కొత్త సెల్ ఫోన్ లేదా ట్యాబ్లు ఇచ్చుట శుభ సూచకమని కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఫీల్డ్ అసిస్టెంట్లకు ప్రత్యేక చొరవ చూపించి వారి జీవితాల్లో వెలుగులు నింపినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. ఫీల్డ్ అసిస్టెంట్లకు జీతాలు పెంచుట, ఫిక్స్ టెన్యూర్ ఎంప్లాయ్‌గా చేసి పే స్కేలు వర్తింపచేయుట వంటి సమస్య లను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం అయ్యే విధంగా చూసిన డాక్టర్ జి సంజీవరెడ్డి ఐఎన్‌టియుసి జాతీయ అధ్యక్షులు, ఆర్డీ చంద్రశేఖర్ ఎర్రగాన్ నాగన్న గౌడ్ ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలిపారు.

## బిజెపి సంక్షేమ పథకాలపై ఇంటింటి ప్రచారం

- బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి తూల వీరేందర్ గౌడ్

**మల్దకల్ ఆగస్టు 3 (జనంసాక్షి)**
రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు మహా సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఆదివారంమండల పరిధిలోని బిజ్వారం గ్రామంలో బూతు అధ్యక్షుడు ప్రతాప్ ,రాధాకృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికి బిజెపి పథకాలు వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలురాష్ట్ర అధికార ప్రతినిధి తుల్ల వీరేందర్ గౌడ్, జిల్లా ఇన్చార్జ్ డికె.స్నిగ్దా రెడ్డి, జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు హాజరు కాగా ఈ సందర్భంగా వారు మాట్లాడుతూఅవినీతిలో కాంగ్రెస్ ,బిఆర్ఎస్ దొందు దొందే అని అన్నారు. ఇంటింటికి తిరిగి బిజెపి పార్టీ చేసిన అభివృద్ధి కార్యక్రమాలు, పథకాలను వివరిస్తూ కరపత్రాలు, డోర్ స్టిక్కర్లు ఇంటింటికి అతికించి సంక్షేమ పథకాలను వివరించారు. గ్రామాలలో ప్రతి బడ్జెట్ నేరుగా గ్రామపంచాయతీలకు కేంద్ర ప్రభుత్వ నిధులే,కరోనా నుంచి ఉచిత బియ్యం నిరంతరంగా పంపిణీ చేస్తుందన్నారు. ఎరువుసబ్సిడీ,సిసి రోడ్లు, వీధిలైట్లు, అంగన్వాడీ సెంటర్లలో చిన్నారులకు గర్భిణీలకు పౌష్టికాహారం కేంద్ర ప్రభుత్వమే ఇస్తుందని వివరించారు. దేశ రక్షణలో కూడా మన దేశం చాలా సురక్షితంగా ఉన్నది మొన్న జరిగిన పహల్గాం దాడిలో కూడా చర్యకు ప్రతి చర్య పాకిస్తాన్ వారి ప్రాంతాలలో నడిబొడ్డున బాంబులు పేల్చి వాళ్ళ స్థావరాలను మట్టి పెట్టిన ఘనత మన నేత ప్రధానమంత్రి నరేంద్ర మోడీజీకే దక్కుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రజలకు ఎలాంటి సంక్షేమ పథకాలు అందించ లేదని, రేపు రాబోయే ఎంపిటిసి జడ్పిటిసి సర్పంచు, వార్డ్ మెంబర్లను భారతీయ జనతా పార్టీ అభ్యర్థులను గెలిపించాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ బండల వెంకటరాములు,జిల్లా ప్రధాన కార్యదర్శి రవి ఎక్బోటే, బలిగేరా శివారెడ్డి, మల్దకల్ మండల అధ్యక్షుడు తిరుపతి రెడ్డి,పట్టణ అధ్యక్షురాలు రజక జయశ్రీ,ఓబీసీ మోర్చా అధ్యక్షుడు దాస్,బిజెపి సీనియర్ నాయకులు దామనాగరాజు, తిమ్మారెడ్డి ,జిల్లా కౌన్సిలర్ మెంబర్ రెడ్డప్ప,సాయినాథ్ రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి తిమ్మప్ప,దరిసెల్లి జంగం రాజశేఖర్ గోకారి,ఈరన్న, గౌడు,రఘుపతి రెడ్డి,తిమ్మన్న,కిశోరు, రఘు,నవీన్ కుమార్ రెడ్డి, తిరుమల,తదితరులు పాల్గొన్నారు.



# చోరి కేసును చేదించిన పోలీసులు

**మానవపాడు, ఆగస్టు 3 (జనం సాక్షి)**
ఎర్రవల్లి, ఉదండాపూర్, మల్దకల్‌లలోని ఎలక్ట్రికల్ షాపులో దొంగతనాన్ని పోలీసులు ఛేదించి రూ. 41000/- లక్షల నగదు, ఇత్తడి, రాగి, ఆటో స్వాధీనం నిందితుల అరెస్ట్ చేశారు. జోగులాంబ గద్వాల జిల్లా, ఇటిక్యాల పోలీస్ స్టేషన్ పరిధిలో ఎర్రవల్లి, ఉదండాపూర్ గ్రామాలలోని ఎలక్ట్రికల్ షాపులలో దొంగతనాన్ని పోలీసులు వేగంగా ఛేదించారు. జూలై 19వ తేదీన రాత్రి సమయంలో గంటల ఎర్రవల్లి ఎక్స్ రోడ్‌లో ఉన్న బికేఎస్ ట్రేడర్స్, సుధాకర్ ఇంజనీరింగ్ షాప్, వెంకటేశ్వర ట్రేడర్స్‌లలో గుర్తు తెలియని దొంగలు రేకులు కట్ చేసి షాపులలో ఉన్న నగదు రూ. 12500, ఒక మొబైల్ ఫోన్, ఇక శాంసంగ్ టాబ్, 3 కిలోల రాగి దొంగలించారని గోపి ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసినారు. 25.07.2025 నాడు రాత్రి సమయంలో



ఉదండాపూర్ గ్రామంలో ఖాజామియాకు చెందిన హెూటల్‌కు ఉన్న రేకులను కట్ చేసి షాప్‌లో ఉన్న నగదు 2500/- రూపాయలను, రామకృష్ణ రెడ్డి కి చెందిన ఇంజనీరింగ్ షాప్‌లో ఉన్న నగదు రూ.7500ను ఎవరో గుర్తు తెలియని దొంగలు దొంగలించారని ఖాజామియా ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఇటిక్యాల ఎస్ఐ వి వెంకటేష్ కేసు నమోదు చేసినారు. అయితే తేదీ 02.08.2025 నాడు ఉదయం 06:00 గంటల సమయంలో ఇటిక్యాల పోలీస్ వారు ఎర్రవల్లి ఎక్స్ రోడ్‌లో వాహనాలను తనకి చేస్తుండగా కర్నూల్ నుండి పెబ్బేర్ వైపు వెళుతున్న ఒక ఆటోలో ఇద్దరు వ్యక్తులు వస్తూ ఎర్రవల్లి ఎక్స్ రోడ్‌లో పోలీస్ వారిని చూసి పారిపోతుండగా ఇటిక్యాల పోలీస్ వారు పట్టుకొని విచారిం చగా ఎర్రవల్లిలో, ఉదండాపూర్‌లో, మల్దకల్ లో చేసిన దొంగతనాలను ఒప్పుకున్నారు. అలాగే ఫిబ్రవరి, మార్చ్ నెలలో శాంతినగర్, అయిజ, ఉండవెల్లి, ధర్మవరంలలో చేసిన దొంగతనాలు ఒప్పుకున్నారు. ప్రజలు తమ ఆస్తిని రక్షించుకోవడంలో అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద వ్యక్తుల గురించి వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని, ఇటిక్యాల పోలీసులు నిందితులను అరెస్ట్ చేయడంలో విజయవంతంగా పనిచేసిన తమ సిబ్బందిని అభినందిస్తున్నారు.

# పట్టాలిచ్చిన స్థలాల్లో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలి

## సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమేల మానిక్

**కొండాపూర్ ఆగస్టు 3 (జనం సాక్షి)**
పట్టాలిచ్చిన స్థలాల్లో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమేల మానిక్ డిమాండ్ చేశారు. కొండాపూర్ మండలం గంగారం గ్రామంలో సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక సమస్యలపై పర్యటించారు.. కార్యక్రమానికి అతిమేల మానిక్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ గంగారం గ్రామంలో సర్వేనెంబర్ 1, 5, 243లో పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చి పట్టాలిచ్చారన్నారు. కానీ ఇండ్ల పర్మిషన్ అడుగుతే ఇవ్వకుండా పంచాయతీ కార్యదర్శి ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు.. లే ఆవుట్ వేసి పట్టాలిచ్చి పొజిషన్ చూపెట్టినారు.. అధికారుల వైఖరితో పేదలు తీవ్రంగా నష్టపోతున్నారని పట్టాలు ఇచ్చిన వారందరికీ వెంటనే ఇండ్ల నిర్మాణం కోసం ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి పేదలను ఆదుకోవాలని అన్నారు.. గ్రామంలో నిరుపేదలైన వారికి నిలువు నీడలేని వారికి శిధిలవస్తలో ఉన్న ఇండ్లను చూసైనా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయలేదన్నారు.. వారికి వెంటనే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని.ఉపాధి హామీ కూలీలకు బిల్లులు రాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రభుత్వం ఎన్ని పథకాలు పెట్టిన పేదల దరిచేరట్లేదన్నారు ప్రజా పాలనలో దరఖాస్తులు పెట్టుకున్న 200 యూనిట్ల లోపు ఉన్న వారికి సైతం కరెంటు బిల్లు మాపి కావడం లేదని, 500 రూపాయలు గ్యాస్ సబ్సిడీ అందడం లేదని మహిళలకు 2500 రూపాయలు ఇస్తామని వృద్ధులకు వితంతు రూ. 4000 వికలాంగుల 6000 పెన్షన్లు పెంచుతామని చెప్పిన అమలుకు నోచుకో



లేదన్నారు. ప్రజా పాలన సందర్భంగా దరఖాస్తులు పెట్టుకొని వారు చాలామంది ఉన్నారని వారు పెట్టుకునేందుకు ఆప్షన్ ఇవ్వాలని. కరెంటు స్తంభాలు పడిపోయే ప్రమాద పరిస్థితిలో ఉన్నాయని వాటిని వెంటనే మార్చాలని డిమాండ్ చేశారు.. మురికి కాలువలు సిసి రోడ్లు నిర్మాణం చేపట్టాలని.. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం వెంటనే చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పోరాటాలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం కొండాపూర్ మండల కార్యదర్శి కే.రాజయ్య, మండల కమిటీ సభ్యులు బాబురావు, ప్రవీణ్, గ్రామ సిపిఎం నాయకులు అనిల్, సొలోమోన్ ,కృష్ణ, యవాన్ ,అర్జున్, గంగమ్మ, ఆంజనేయులు, ఏసమ్మ, సురేష్, బాలమణి, ప్రశాంత్, సంజీవ్,తదితరులు పాల్గొన్నారు.

# కొండాపూర్ మండలంలో మెజార్టీ స్థానాలు

## - బిజేపి కే మండల ప్రభారీ సుధాకర్

**కొండాపూర్ ఆగస్టు 3(జనం సాక్షి)**
రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజార్టీ స్థానాలు భారతీయ జనతా పార్టీ కైవసం చేసుకుంటుందని మండల ప్రబారి సుధాకర్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోనీ మారేపల్లి గ్రామంలో మండల అధ్యక్షు లు శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో మహా సంపార్క్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల ప్రభారీ సుధాకర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజార్టీ సర్పంచ్ లు బిజెపి అభ్యర్థులను గెలుపించుకుంటామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా నెరవేర్చలేదన్నారు. వృద్ధులకు వితంతులకు పెంచుతమన్నా పెన్షన్ పెంచలేదు, రైతు రుణ మాఫి కూడా పూర్తి స్థాయిలో జరుగలేదని, గ్రామల్లో సర్పంచ్ లు లేక గ్రామాలు అభివృద్ధి లేకపోవడం.చాలా గ్రామాల్లో నీటి కొరత లాంటివి ఎన్నో సమస్యలు ఉన్నాయన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ బలపరిచిన అభ్యర్థులు గెలిపించలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల



అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి శివ, కృష్ణ గౌడ్, యువ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నరేన్ దేశ్ పాండే, జిల్లా కౌన్సిల్ సభ్యులు రాజేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు ఆంజనేయులు,బుచ్చయ్య,భూపాల్ గౌడ్, ప్రశాంత్,మల్ల రెడ్డి, ప్రశాంత్, మల్లేశం, మధు గౌడ్,నరేష్, శంకర్, రాకేష్, భాను తదితరులు పాల్గొన్నారు.



# ఎంపీని కలిసిన బాదేపల్లి పాఠశాల శతాబ్ది ఉత్సవ కమిటీ

**జడ్చర్ల, ఆగస్టు 3 (జనం సాక్షి) :**
బాదేపల్లి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల శతాబ్ది ఉత్సవాల కమిటీ సభ్యులు ఎంపీ డీకే అరుణను ఆదివారం మహబూబ్ నగర్‌లోని ఆమె నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నవంబర్‌లో నిర్వహించే మూడు రోజుల శతాబ్ది ఉత్సవాలకు సహాయ, సహకారాలు అందించాలని కోరారు. ప్రధానంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్మును ఉత్సవాలకు తీసుకురావాలని కోరారు. పాఠశాలను సైతం విజిట్ చేయాలని విన్నవించారు. స్పందించిన ఆమె రాష్ట్రపతిని ఆహ్వానిస్తూ పాఠశాల నుంచి మెయిల్ చేయాలని సూచించారు. అలాగే తాను సైతం మెయిల్ చేస్తూ అపాయింట్ మెంట్ కోరుతానని భరోసా ఇచ్చారు. ఉత్సవాలకు కేంద్ర మంత్రులను తీసుకురావాలని కోరగా సానుకూలంగా స్పందించారు. ఎంపీని కలిసిన వారిలో ఎంఈఓ మంజులా దేవి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చంద్రకళ, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు రవిశంకర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కృష్ణ, ప్రధాన కార్యదర్శి రమణా చార్యులు, కోశాధికారి రామకృష్ణ, ఉపాధ్యక్షులు జీనురాల సత్యం, ఆకుల వెంకటేష్, సంతోష్ చారి, శ్రీహరి, ప్రకాష్, అర్జున్, కార్యనిర్వహణ కార్యదర్శి కంచుకోట ఆనంద్, నరేష్, మహిళా కమిటీ అధ్యక్షురాలు మౌనిక, సయ్యద్ ఇబ్రహీం, గోపాల్, స్వాతి, ప్రసన్న, ఉపాధ్యాయులు లక్ష్మణ్, శంకర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# మద్దెలబండలో యజ్ఞం



**మల్దకల్, ఆగస్టు 3 (జనంసాక్షి) :** మండల పరిధిలోని మద్దెలబండ గ్రామంలో ఆదివారం దయానంద విద్యా సమితి (ఆర్యసమాజ్) గద్వాల వారిచే శ్రీ శివ సీతారామాంజనేయ దేవాలయంలో శ్రావణ మాస సామూహిక యజ్ఞ కార్యక్రమంలో దేవయజ్ఞం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు యజ్ఞ దంపతులుగా పాల్గొన్నారు.శ్రీ పుట్ట శ్రీనివాస్ ఆర్య ఈ క్రతువుకు బ్రహ్మత్వం వహించారు.

# గుడిహుండీ ఎత్తుకెళ్లిన గుర్తుతెలియని దొంగలు

**మల్దకల్ ఆగస్టు 3(జనంసాక్షి)**
మండల పరిధిలోనిమద్దెలబండ గ్రామంలో ఉన్న శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో ఆదివారం రాత్రి గుర్తుతెలియని దొంగలు దేవాలయం తాళాలు పగలగొట్టి గుడిలో ఉన్న హుండీని ఎత్తుకెళ్లి బయటకు తీసుకువచ్చి అందులో ఉన్న నోట్లను మాత్రం తీసుకెళ్లారని ఆలయ అధ్యక్షుడు సిద్దయ్య తెలిపారు. ఈ సంఘటనపై మల్దకల్ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు. గ్రామాల్లో అందరూ దేవాలయాలకు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిస్తున్నారు. మండలంలో ని గ్రామాల్లో ఉన్న దేవాలయం వద్ద సెక్యూరిటీ సిబ్బందిని ఏర్పాటు చేసి దొంగతనం జరగా జరగకుండా చూడాల్సిన బాధ్యత గ్రామస్తుల,అధికారులు, పోలీస్ యంత్రాంగంపై ఉంది.



## మీనాక్షి నటరాజన్‌ను కలిసిన నారాయణ యాదవ్



**సంగారెడ్డి, ఆగస్టు 3 (జనం సాక్షి)**

ఏఐసీసీ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్‌ను సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు నారాయణ యాదవ్ కలిశారు. జనహిత పాదయాత్రలో భాగంగా ఆందోల్ నియోజకవర్గం సంగుపేట చౌరస్తాలో నిర్వహించిన కార్యక్రమానికి హాజరైన మీనాక్షి నటరాజన్ నారాయణ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు.

## శిక్షణకు సాయం.. కొలువు కైవాసం



**పాపన్నపేట, ఆగస్టు 03 (జనంసాక్షి) :**

కలిసి చదువుకున్న మిత్రుడు సహాయం చేయ దంతో ఓ యువకుడికి ప్రభుత్వ ఉద్యోగం వచ్చింది. పాపన్నపేటకు చెందిన సమీరోద్దీన్ ఐటిఐ చదివాడు. 2019లో విద్యుత్ శాఖలో జెఎల్ఎం పోస్టుకు దరఖాస్తు చేశాడు. అదే గ్రామానికి చెందిన తన పదవ తరగతి మిత్రుడు ఫైమొద్దీన్ కోచింగ్‌కు ఆర్థిక సాయం చేశాడు. దీంతో సమీరోద్దీన్ కష్టపడి చదివి 2020లో ఆ శాఖలో ఉద్యోగం పొందాడు. 2024లో ఏఎల్ఎంగా పదోన్నతి లభించింది. ప్రస్తుతం చీకోడ్ గ్రామంలో విధులు నిర్వహిస్తున్నారు. ఆగస్టు 3 స్నేహితుల దినోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్నేహితులు సహాయం చేస్తే కొన్ని కుటుంబాలలో వెలుగు వస్తుందన్నారు.

## సురేష దశదినకర్మకు టెన్త్ క్లాస్ మిత్ర బృందం ఆర్థికసాయం



**శ్రీరంగాపూర్ ఆగస్టు 3 (జనం సాక్షి) :** శ్రీరంగాపూర్ మండలం కేంద్రంలో 26 జూలై రోజున విద్యుత్ షాక్ గురైన పొలిటికల్ పవర్ దినపత్రిక రిపోర్టర్ సురేష్ మృతిచెందగా టెన్త్ క్లాస్ మిత్రబృందము వారి ఆర్థిక పరిస్థితిని చూచి వారికి దశదినకర్మ రోజున మిత్రులందరు కలిసి దాదాపు వారి భార్యకు రూ.80,000 ఆర్థిక సహాయం అందజేశారు. వారికి ఇద్దరు కుమారులు ఉన్నారు ప్రభుత్వం వారిని ఆదుకొని వారి కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని ప్రకటించాలని వారి మిత్రులు కోరారు. సురేష్ భార్య మాట్లాడుతూ మా పరిస్థితిని గమనించి మాకు ఆర్థిక సాయం చేసిన వారందరికీ పేరుపేరునా పాదాభివందనాలు అన్నా రు.

## మధుర జ్ఞాపకాలును నెమరు వేసుకున్న స్నేహితులు

**- స్నేహితుల ఆత్మీయ సమ్మేళనం**

**చిన్నశంకరంపేట ఆగస్టు 03 (జనం సాక్షి)**

స్నేహితుల దినోత్సవం పురస్కరించుకొని ఆదివారం చిన్నశంకరంపేట మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో స్నేహితుల దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. సృష్టిలో అతి మదుర మైనది స్నేహబంధమే అనే ఒక పదం మనసుకు సాంత్వన ఇస్తుంది. దుఃఖం తోడుగా, నీడగా నిలిచేదే స్నేహితుడే. ఆనాటి మధుర జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ, కాసేపు సరదాగా గడిపారు. అనిల్, ఎల్లం, లాలు ప్రసాద్, నరేష్, నర్సింలు, వెంకట రమణ, మేడిమురళి, గిరి,ఉదయ్ ,సాయిలు,సంధ్య, సోని, అఖిల, సౌజన్య, తదితరులు పాల్గొన్నారు.



# బిజెపి సంక్షేమ పథకాలపై ఇంటింటి ప్రచారం

**బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి తూల వీరేందర్ గౌడ్**



**మల్దకల్ ఆగస్టు 3 (జనంసాక్షి)**

రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు మహా సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఆదివారం మండల పరిధిలోని బిజ్వారం గ్రామంలో బూతు అధ్యక్షుడు ప్రతాప్ ,రాధాకృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికి బిజెపి పథకాలు వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలురాష్ట్ర అధికార ప్రతినిధి తుల్ల వీరేందర్ గౌడ్, జిల్లా ఇన్చార్జ్ డికె.స్నిగ్ధా రెడ్డి, జిల్లా అధ్యక్షుడు రామాంజనే యులు హాజరు కాగా ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అవినీతిలో కాంగ్రెస్ ,బిఆర్ఎస్ దొందు దొందే అని అన్నారు. ఇంటింటికి తిరిగి బిజెపి పార్టీ చేసిన అభివృద్ధి కార్యక్రమాలు, పథకాలను వివరిస్తూ కరపత్రాలు, డోర్ స్టిక్కర్లు ఇంటింటికి అతికించి సంక్షేమ పథకాలను వివరించారు. గ్రామాలలో ప్రతి బడ్జెట్ నేరుగా గ్రామపంచాయతీలకు కేంద్ర ప్రభుత్వ నిధులే, కరోనా నుంచి ఉచిత బియ్యం నిరంతరంగా పంపిణీ చేస్తుందన్నారు. ఎరువు సబ్సిడీ, సిసి రోడ్లు, వీధిలైట్లు, అంగన్వాడీ సెంటర్లలో చిన్నారు లకు గర్భిణీలకు పౌష్టికాహారం కేంద్ర ప్రభుత్వమే ఇస్తుందని వివరించారు. దేశ రక్షణలో కూడా మన దేశం చాలా సురక్షితంగా ఉన్నది మొన్న జరిగిన పహల్గాం దాడిలో కూడా చర్యకు ప్రతి చర్య పాకిస్తాన్ వారి ప్రాంతాలలో నడిబొడ్డున బాంబులు పేల్చి వాళ్ళ స్థావరాలను మట్టి పెట్టిన ఘనత మన నేత ప్రధానమంత్రి నరేంద్ర మోడీజీకే దక్కుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రజలకు ఎలాంటి సంక్షేమ పథకాలు అందించ లేదని, రేపు రాబోయే ఎంపిటిసి జడ్పిటిసి సర్పంచు, వార్డ్ మెంబర్లను భారతీయ జనతా పార్టీ అభ్యర్థులను గెలిపించాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ బండల వెంకటరాములు, జిల్లా ప్రధాన కార్యదర్శి రవి ఎక్బోటే, బలిగేరా శివారెడ్డి, మల్దకల్ మండల అధ్యక్షుడు తిరుపతి రెడ్డి,పట్టణ అధ్యక్షురాలు రజక జయశ్రీ,ఓబీసీ మోర్చా అధ్యక్షుడు దాస్,బిజెపి సీనియర్ నాయకులు దామనాగరాజు, తిమ్మారెడ్డి, జిల్లా కౌన్సిలర్ మెంబర్ రెడ్డప్ప, సాయినాథ్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి తిమ్మ ప్ప, దరిసెల్లి జంగం రాజశేఖర్ గోకారి, ఈరన్న, గౌడు, రఘుపతి రెడ్డి,తిమ్మన్న,కిశోరు, రఘు, నవీన్ కుమార్ రెడ్డి, తిరుమల, తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో మహా పాదయాత్ర

**- భారీ సంఖ్యలో తరలి వెళ్లిన వీరశైవ లింగాయత్‌లు**

**సంగారెడ్డి, ఆగస్టు 3 (జనం సాక్షి)**

వీరశైవ లింగాయత్‌ల ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన 18వ మహా పాదయాత్రకు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా వీరశైవ లింగాయత్ సమాజం సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఇప్పపల్లి నర్సింలు మాట్లాడుతూ వీరశైవ లింగాయత్ మహాపాదయాత్ర కమిటీ ఆధ్వర్యంలో లోక కళ్యాణార్థం 18వ మహాపాదయాత్ర నిర్వహించడం జరిగిందన్నారు. లోక కళ్యాణార్థం నిర్వహించిన కార్యక్రమానికి వీరశైవ లింగాయత్‌లు హాజరైయరన్నారు. పాదయాత్రలో సంగారెడ్డి జిల్లా వీరశైవ లింగాయత్ సమాజం కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**- పాఠశాలకు 25 కుర్చీల బహూకరణ**
**- జడ్చర్ల జిల్లా పరిషత్ పాఠశాల**
**2000- 01-10వ తరగతి బ్యాచ్**

**జడ్చర్ల, ఆగస్టు 3 (జనం సాక్షి):**

మున్సిపాలిటీ పరిధిలోని కావేరమ్మ పేట రోడ్డులో గల జడ్చర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2000- 2001 సంవత్సరంలో 10వ తరగతి తరగతి చదివిన విద్యార్థులు ఆదివారం పాఠశాలలో సిల్వర్ జూబ్లీ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళ నాన్ని ఘనంగా నిర్వహించుకు న్నారు. విద్యార్థిని, విద్యార్థులు ఒకరిని ఒకరు ఆప్యాయంగా పలకరిం చుకుంటూ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకు న్నారు. విద్యార్థి దశలో గురువులతో, మిత్రులతో మెలిగిన సందర్భాలను తెలియజేస్తూ ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తమ గురువులను సన్మానించి వారి ఆశీర్వాదాలను పొందారు. పూర్వ విద్యార్థులను చూసి గురువులు ఆనందించారు.



వారు ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆశీర్వదిం చారు. ఉపాధ్యాయులపై విద్యార్థుల ప్రేమాభిమా నాలు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకున్నారు. 10వ తరగతి 2000 – 01 బ్యాచ్ తరపున పాఠశాలకు 25 కుర్చీలను అందజేశారు. కార్యక్రమంలో పూర్వ గురువులు దేవానందం, యాదమ్మ, మేరీ, భారతి, అమినోద్దీన్, రఫీ, ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్ పర్సన్ పుష్పలత, నాయకులు జనంపల్లి దుష్యంత్ రెడ్డి, కౌన్సిలర్లు కుమ్మరి రాజు, జ్యోతి రెడ్డి, చైతన్య చౌహాన్, విజయ్, మాజీ వార్డు మెంబ ర్లు జగదీష్, భాస్కర్, 2000- 01 పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు వెంకటేష్, బాబా, శ్రీను, పూర్వ విద్యార్థులు కిరణ్ కుమార్, మధు, యాదగిరి, శివలీల, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ నిధులతోనే అభివృద్ధి

**రాజోలి, ఆగస్టు 3 (జనంసాక్షి) :**

కేంద్ర ప్రభుత్వ నిధులతోనే గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందుతున్నాయని బిజెపి నాయకులు మాజీ ఎంపీ పోతుగంటి రాములు అన్నారు. ఆదివారం రాజోలి మండల కేంద్రంలోని బిజెపి మండల అధ్యక్షులు శశికుమార్ ఆధ్వర్యంలో గృహ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా బీజేపీ నాయకులు ఇంటింటికి తిరిగి కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రచారాన్ని నిర్వహించారు. రానున్న స్థానిక ఎన్నికల్లో బిజెపి పార్టీ అభ్యర్థి గెలువాలన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక అనేక సంక్షేమ పథకాలు ఆగిపోయాయన్నారు. అబద్ధపు హామీలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని..అధికారంలోకి వచ్చాక బస్తీల్లో ఉండే పేదల ఇండ్లు కూలుస్తున్నదని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి నాయకులు రామచంద్ర రెడ్డి, అలంపూర్ బిజెపి సీనియర్ నాయకులు రాజగోపాల్, సంజీవరెడ్డి, నాగేశ్వర్ రెడ్డి, బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాజశేఖర్ శర్మ, మండల అధ్యక్షుడు గోపాలకృష్ణ, భగత్ రెడ్డి, నాగరాజ్, నరసింహులు,



గోవిందరాజులు, తిరుపతి, రమేష్, బాబు, భీమన్న, గట్టు, రాము, చిన్నప్ప, వీరేష్ మహేష్, కురువ మహేష్, మద్దిలేటి, రాము కొంకతి రాము నరసింహులు, విజయ్, ఉప్పల శంకర్ తదితరులు పాల్గొన్నారు.